

# క్రీస్తు పుట్టుక నిరీక్షణ ఫలం..!!

ఏసు అంటే రక్షకుడు. ఆయన జననం రక్షణోదయం.

ఆ మహనీయుడి పుట్టుక ఒక సంచలనం. ప్రభువు రాకతో విశ్వాసుల ఎదురుచూపులు ఫలించాయి.

క్రీస్తు ఉదయించిన క్రిస్మస్ సందర్భంగా ప్రభువును ప్రస్తుతించుకుందాం.

2లో...



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం | 25 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 7

గడువు ముగిసినా రోడ్డు పనులెందుకు పూర్తి చేయడం లేదు

ఆ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోండి

స్మార్ట్ సిటీ పనులపై ప్రజలకు స్పష్టత ఇవ్వండి

సర్కారీ ఆసుపత్రుల దుస్థితి ఇక మారదా?

ప్రభుత్వ ఆసుపత్రుల్లో గోల్ మాల్ జరుగుతుంటే పట్టించుకోరా

ఇకపై సర్కారీ ఆసుపత్రుల రుపురేఖలు మార్చాల్సిందే....

పేదలను ఇబ్బంది పెడితే... ఖబడ్దార్...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీరు రెండు కళ్లుగా భావించాలి

కొందరు అధికారులు ఒంటి కన్నుతోనే వ్యవహరిస్తూ కేంద్ర పథకాలపై నిర్లక్ష్యం చేస్తున్నారు

పొగ బాధ ఉండకూడదని ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇస్తుంటే...

మీరింకా కట్టెల పొయ్యిపైనే 'మిడ్ డే మీల్'

వంట గ్యాస్ పైనే 'మధ్యాహ్న భోజనం' వండాల్సిందే

కూలీలకు 100 రోజులు ఎందుకు పని కల్పించలేకపోతున్నారు

ఎంపీ లాడ్స్ నిధుల పనుల్లోనూ ఆశించిన ప్రోగ్రెస్ లేకపోతే ఎట్లా?

'దిశ' సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్

రెండు గంటలకుపైగా వాడి వేడిగా దిశ సమావేశం

అధికారుల అలసత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి




## గరం... గరంగా...

8లో..

# దిశా సమావేశం



కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనుల్లో గడువు ముగిసినా పూర్తి చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్లంతా సిండికేట్ గా మారి తమాషా చేస్తూ ప్రజలకు ఏళ్ల తరబడి ఇబ్బంది కలిగిస్తున్నారని మండిపడ్డారు. ఇకపై చూస్తూ ఊరుకోబోమని సిండికేట్ గా మారి గడువులోగా పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లకు 60 సీ కింద నోటీసులిచ్చి చర్యలు తీసుకోవాలని కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున విద్య, వైద్య శాఖలకు నిధులిస్తున్నా, ప్రభుత్వ ఆసుపత్రులకు పైసలిస్తున్నా వాటి పనితీరు మెరుగుపర్చుకోకపోవడంపైనా తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

◆ కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి

## భారత్ బ్రాండ్ విక్రయ వాహనాలను ప్రారంభించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి,**

పేదలు మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో ఆహార ఉత్పత్తులు విక్రయాలు జరపాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన "భారత్ బ్రాండ్" విక్రయవాహనాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ భారత్ బ్రాండ్ అనేది మధ్యతరగతి ప్రజలకు ఆహార ధాన్యాలతో సహా అవసరమైన వస్తువులను సబ్సిడీ ధరలకు అందించడానికి కేంద్ర ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమం వల్ల బ్రాండెడ్ ఉత్పత్తుల రిటైల్ ధరలు అదుపులో ఉంటాయన్నారు. సహకార సంఘాల ద్వారా ఉత్పత్తులను తక్కువ ధరలకు ధరలకు విక్రయిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం

# నాణ్యమైన భోజనం అందించాలి..

విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్న మంత్రి..

కేజీబీవీ ఉపాధ్యాయులు సమ్మె విరమించాలి..

కేజీబీవీ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్..



**చిగురుమామిడి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**

కేజీబీవీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను, నాణ్యమైన భోజనాన్ని అందించడంలో ఎలాంటి రాజీ పడొద్దని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలను మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. కేజీబీవి ఉపాధ్యాయులు సమ్మెలో ఉండటంతో విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యల పై నేరుగా

మిగతా 2లో...

## వివేకానంద మినీ స్టేడియంని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 24 ప్రజా జ్యోతి:**

జగిత్యాల పట్టణంలో మినీ స్టేడియం , గ్రౌండ్ ఇండోర్ స్టేడియం స్విమ్మింగ్ పూల్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్టేడియంలో కావాల్సిన మరమ్మత్తులను చేయించాలని సూచించారు. అలాగే స్విమ్మింగ్ పూల్ వాటర్ ని టెండరింగ్ ద్వారా శుభ్రపరచాలని అలాగే ఆవరణలో పిచ్చి మొక్కలను క్లీనింగ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట, ఆర్డీవో, మధుసుధను, మున్సిపల్ కమిషనర్ , చిరంజీవి,ఎమ్మార్వో, జిల్లా స్పోర్ట్స్ యూత్ అధికారి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గంగపుత్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### – టిపీసీసీ డెలిగెడ్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు



**మల్లాపూర్ డిసెంబర్ 24,ప్రజాజ్యోతి:**

మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘ సభ్యులు టిపిసిసి డెలిగేడ్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావును వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి గంగపుత్రులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. దీనికిగాను సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మహిళలు పుష్ప గుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొగిలిపేట గ్రామ గంగపుత్రులు, మహిళా సొసైటీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం సర్వ సభ్య సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 24, ప్రజా జ్యోతి**

పురపాలక సంఘం జగిత్యాలలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మన్ గారి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.అనంతరం నూతనంగా నియామకం అయిన వార్డు అధికారులు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేయగా,శుభా కాంక్షలు తెలిపి పట్టణ పారిశుధ్యం,అభివృద్ది కార్యక్రమాల విషయం లో పట్టణాన్ని రాష్ట్రం లో ముందువరుసలో ఉండే విధంగా చిత్త శుద్ధి తో పని చేయాలని ఆకాంక్షించారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి,కమిషనర్ చిరంజీవి,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి..





(మొదటి పేజీ తరువాయి...)

మంత్రి పొన్నం ప్రభాకర్ నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు.పాఠశాలలో సగం మంది ఉపాధ్యాయులు సమ్మెలో ఉండగా విధుల్లో ఉన్న వారు అన్ని తరగతులు జరిగేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.ఇప్పటికే పూర్తైన పాఠాలను చదవడంతో పాటు ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థుల పరీక్షలు సమీపిస్తుండటం,ఇంకా సిలబస్ పూర్తి కాకపోవడం దృష్ట్యా కేజీబీవీ ఉపాధ్యాయులు సమ్మె విరమించాలన మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని తక్షణమే సమ్మె విరమించి విధుల్లోకి హాజరుకావాలని కేజీబీవీ సమ్మె చేస్తున్న రాష్ట్ర నాయకులతో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఫోన్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కేజీబీవీ పాఠశాలలో ప్రతి తరగతిలో విద్యార్థినులతో ముచ్చటించారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిన తరువాత అందుతున్న ఆహారం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం అందుతుందని మెనూ ప్రకారం కూరలు, ఇతర ఆహార పదార్థాలు అందుతున్నాయని విద్యార్థులు తెలిపారు. పాఠశాల వంటగదిని అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు.విద్యార్థులకు మధ్యాహ్నం వండిన వంటలు అన్నం కూరలను,అక్కడే ఉన్న కూరగాయలను పరిశీలించారు.వంటకు ఉపయోగించే వస్తువులు నాణ్యతలో రాజీ ఉండకూడదని ఆదేశించారు.విద్యార్థులకు అందుతున్న అరటి పండ్లను,కేజీబీవీ స్కూల్ పరిసరాలను పరిశీలించారు.స్కూల్ గ్రౌండ్ ఆవరణలో బుష్ క్లియరెన్స్ చేయాలని ఆదేశించారు.పాఠశాల పరిసరాల్లో మునగ, జామ, నిమ్మ , కరివేపాకు తదితర ఉపయోగపడే మొక్కలు నాటాలని సూచించారు.ప్రహరీ గోడ వద్ద ఉన్న పిచ్చి చెట్లు తొలగించి శుభ్రం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు పుట్టుక నిరీక్షణ ఫలం..!!

**ధర్మపురి, (డిసెంబర్ 24) ప్రజా జ్యోతి:**



దేవుడు ఐదు రోజులపాటు ఈ అందమైన విశ్వాన్ని సృష్టించాడని బైబిలు చెబుతున్నది. ఆరో రోజు ఈ విశ్వం అనుభవానికి మహా మేధా సంపన్నుడిగా మానవుడిని సృష్టించాడు. వారిని, వాటన్నిటినీ చూసి ఆనందించమన్నాడు. ఆ తోట మధ్య ఉన్న చెట్టు ఫలాలు మాత్రం తాకొద్దనీ, తినొద్దని హవ్వా, ఆదాములను హెచ్చరించాడు దేవుడు. 'మంచి చెడ్డల వృక్షమొకటి ఉంచినాను ఈ తోట లోపల. ముట్టవలదు ఈ ఫలము మీరలు గట్టి యాజ్ఞ ఇదే!' (రక్షణోదయం) అని ఆజ్ఞాపించాడు. సాతాను సర్పం. హవ్వా, ఆదాముల మధ్యలో ప్రవేశించింది. దేవుడు తినొద్దన్న ఫలాన్ని హవ్వ చేతికి అందించింది. దేవుడి ఆదేశాన్ని మీరారు. మోయలేని మాయ ఇద్దరినీ ఆవహించింది. ఆజ్ఞ మీరిన హవ్వా, ఆదాములు దేవుడి ముఖం చూడలేక దుఃఖ క్రాంతులైపోయారు. తమను రక్షించమని వేడుకున్నారు. పూర్వభాగ్యం కలుగజేయమని కోరుకున్నారు.సాతాను ప్రభావానికి లోనైన హవ్వా, ఆదాములను దేవుడు మన్నించాడు. సర్పానికి (సాతానుకు) ఘాటైన హెచ్చరికలు చేశాడు. 'నీకునూ (సర్ప సాతానుకు), స్త్రీ (మరియ) సంతానమునకు వైరము కలుగజేసెదను' (ఆది:3:15) అన్నాడు. ఈ మానవ సంతానానికి దేవుడి రక్షణ కావాలని సూచించారు ప్రవక్తలు. 'ప్రభువు తానే ఒక సూచన మీకు చూపును.కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును (యెషయా 7:14 )' అని ప్రవచించాడు యెషయా ప్రవక్త. ప్రవక్త మీకా బెత్లెహేం గురించి,దాని భాగ్యం గురించి చెప్పినప్పుడే క్రీస్తు రాక గురించి సూచన జరిగింది. ఆయన వచ్చి మానవాళికి మహా మార్గంగా నిలుస్తాడన్న సూచన జరిగింది.ఇలా సాక్షాత్తూ యెహోవా దేవుడు సూచన చేశాక, ఇర్మియా లాంటి ప్రవక్తలు, మోషే లాంటి విమోచకులు, క్రీస్తుకు ముందు రాజైన దావీదు మహారాజు, భక్తులూ ఎంతో కాలం క్రీస్తు రాక కోసం ఎదురుచూశారు.ఆ నిరీక్షణ ఫలితమే క్రిస్మస్ పర్వం.బెత్లెహేంలో దైవ కుమారుడైన క్రీస్తు ఉదయించాడు. ఒక పశువుల పాకలో కన్యక గర్భం నుంచి జన్మించాడు.పచ్చిక పొలాల్లో తమ పశువులకు కాపలా కాస్తున్న కాపర్లకు దూతలు వచ్చి శుభవార్త చెప్పారు. ఎవరూ నమ్మలేదు.ఆ వెంటనే నీలి నింగిలో ఒక పెద్ద చుక్క పొడిచింది. దానికో పెద్ద తోక. ఈ తోక చుక్క ఉదయించడానికీ, మహాత్ముల జననానికీ చాలా సంబంధాలు ఉన్నాయని దూతలు చెబితే కాపర్లు విన్నారు.అందుకే బెత్లెహేంలో ఏదో జరుగుతుందని హుటాహుటిన వెళ్లారు. మరియ చేతి పొత్తిళ్లలోని శిశువును దర్శించారు.బాలయేసు కాంతి చూసి 'అర్ధరాత్రి సూర్యుడు పొడిచాడా' అని ఆశ్చర్యపోయారు.తమ పేద ఊరిలో ఇదో వింతైన సంఘటన అని ఎగిరి గంతులేశారు.' ఇంతటి మహనీయుడు ఈపశువులు మేసే కొట్టంలో పుట్టడం ఏమిటా?' అని బాధపడ్డారు.కానీ, యోసేపు, మరియలు పుణ్య దంపతులు.వీరు నజరేతు నివాసులు. జనాభా లెక్కలు రాయించుకోడానికి తమతమ పూర్వికుల ప్రదేశాలకు వెళ్లాలి. ఈ నేపథ్యంలో వీరిద్దరూ తమ పూర్వుల భూమియైన బెత్లెహేం పురానికి వచ్చారు.బెత్లెహేం, నజరేతు మధ్య దూరం 90 కిలోమీటర్లు. నిండు గర్భిణి మరియ. ఒక్క సత్రం కూడా ఖాళీ లేదు. మనసున్న 'మనిషి' కనిపించలేదు. ఆ రాత్రి విషమ పరీక్ష. చేసేది లేక, ఆ దగ్గరలోని పశువుల పాకలోనికి వెళ్లారు. అక్కడే కన్యమరియ ప్రభువుకు జన్మ ఇచ్చింది. ఆ చీకటి రాత్రి కాస్త పట్టపగలల్లే మారిపోయింది. పుట్టగానే వెలుగులు పంచిన ప్రభువు.. ఈ శకానికి కర్త అని విశ్వాసుల నమ్మకం. ఆయన జీవితం ఆదర్శమయం.ఆయన మాటలు సదా స్మరణీయం. క్రీస్తు మార్గం సదా ఆచరణీయం.

## ధర్మపురి కోర్టు లో ఈ-సేవ కేంద్రం ప్రారంభం

**ధర్మపురి (డిసెంబర్ 24) ప్రజా జ్యోతి:**

ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణం లో ఈ – సేవ కేంద్రాన్ని చీఫ్ జస్టిస్ అఫ్ తెలంగాణ అలోక్ ఆరాధే వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి శ్యాంప్రసాద్,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రౌత్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ రామడుగు రాజేష్,బంధేలా రమేష్,మామిడాల శ్రీకాంత్,అప్పల నిరంజన్,ఇమ్మడి శ్రీనివాస్,దుమ్మేనా శ్రీనివాస్,బత్తిని ఇంద్రకరణ్,మసర్తి భాస్కర్,గూడ జితేందర్ రెడ్డి,ఒరగంటి చంద్రశేఖర్,సుంకే రాజు, నరేందుల సురేందర్, కరకురి సురేందర్ గార్లు పాల్గొన్నారు.



# మానకొండూర్ పీఎస్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ






**కరీంనగర్ క్రైం, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి,**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని మానకొండూరు పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం ట్రైనీ ఐ.పి.ఎస్. యాదవ్ వసుంధర ఫౌరెబి తో కలిసి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మోహంతి ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సెయింట్ జార్జ్ విద్యాసంస్థలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి**



కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (సిబిఎస్ఈ), రేకుర్తి, విద్యానగర్, తీగలగుట్టపల్లి లో గల సెయింట్ జార్జ్ వినోస్ బ్లాక్ ల (సిబిఎస్ఈ) లో సెమీ క్రిస్మస్ వేడుకల్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి చైర్మన్ డా. పి. ఫాతిమా రెడ్డి హాజరై అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి అధ్యాపక బృందంతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏసుక్రీస్తు యొక్క జన్మ వృత్తాంతాన్ని వారు చూపిన దయ జాలి ప్రేమలను నాటక ప్రదర్శన ద్వారా కళ్ళకు కట్టినట్టుగా ప్రదర్శించారు. విద్యార్థులు క్రిస్మస్ పాటలు, నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యయక బృందం తదితరులు పాల్గొన్నారు,




# కేంద్ర హోంమంత్రి వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ర్యాలీ

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి,**



కేంద్ర హోంమంత్రి అమిత్ షా బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా అమిత్ షాకు వ్యతిరేకంగా మంగళవారం కరీంనగర్ కోర్టు చౌరస్తా నుండి ఇందిరా చౌక్ వరకు సమ్మాన్ మార్చ్ ర్యాలీ నిర్వహించారు, బాబా సాహెబ్ అంబేద్కర్ పై రాజ్యాంగం పట్ల ప్రమాదకరంగా, అమర్యాదగా వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను కేంద్ర హోం మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు, ఈ సమ్మాన్ మార్చ్ ర్యాలీలో డిసిసి అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు, డివిజన్ ఇంచార్జ్ లు, మండల అధ్యక్షులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి



**కరీంనగర్ క్రైం, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి,**

కరీంనగర్ కమీషనరేట్ లోని రామడుగు పోలీసుస్టేషన్ లో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న ఏ.ఆర్. హెడ్ కానిస్టేబుల్ జి. రాజిరెడ్డి అనారోగ్య కారణంగా మంగళవారం మృతి చెందారు. రాజిరెడ్డి 1995 సంవత్సరంలో పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా భర్తీ అయ్యారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. రామడుగు ఎస్సై శేఖర్, ఆర్ ఎస్సై శ్రీకాంత్ కమీషనరేట్ వెల్ఫేర్ తరుపున అంత్యక్రియల్లో పాల్గొని మృతదేహానికి నివాళులర్పించారు.

# భారతదేశం గర్వించదగ్గ గొప్ప దర్శకుడు శ్యాం బెనగల్

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 24, (ప్రజాజ్యోతి)**



భారతీయ సినిమాకు ఎంతో వన్నె తెచ్చిన గొప్ప సినీ దర్శకుడు శ్యాం బెనెగల్ అని, ఆయన అకాల మరణం భారతీయ సినిమాకు తీరని లోటని అమ్మ ఆర్ట్స్ అకాడమి, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, న్యాయవాది, సైకాలజిస్ట్, ఎమ్మెల్సీ అభ్యర్థి దయాల ఓంప్రసాద్ విచారం వ్యక్తం చేశారు. 1973లో అంకుర్ చిత్రంతో తెరంగేట్రం చేసి, 8 జాతీయ అవార్డులతో పాటు పద్మశ్రీ, పద్మభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, ఏఎన్నార్ జాతీయ పురస్కారాలు అందుకున్న గొప్ప దర్శకుడని, అంకుర్, నిశాంత్, త్రికాల్, ఆరోహణ్, జునూన్, సమీర్ తదితర చిత్రాలు తెరకెక్కించడంతో పాటు, భూదాన్ పోచంపల్లి చేనేత కార్మికుల జీవితాలను, తెలంగాణ పల్లె జీవన చిత్రాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన కళాకారుడు శ్యామ్ బెనగల్ అని ఓం ప్రసాద్ అన్నారు. ప్రపంచ ఖ్యాతి గడిచిన శ్యామ్ బెనగల్ భారత సినీ పరిశ్రమ గర్వించదగ్గ గొప్ప దర్శకుడని కొనియాడారు. ఆయన ఎంతో మంది దర్శకులకు ఆదర్శం అని, ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేయడంతో పాటు, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# లోటస్ పాండ్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు





**జమ్మికుంట, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి:**

జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఐక్యతకు నిదర్శనమని అన్నారు. క్రిస్మస్ విశిష్టతను, జీసస్ జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు క్రిస్మస్ చెట్టు తయారీ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఏంజెల్, శాంటాక్లాజ్ వేషధారణలో క్రిస్మస్ విశిష్టత తెలిసేలా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**సుల్తానాబాద్, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):**

స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల లో క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ.. క్రిస్మస్ అనేది ఏసుక్రీస్తు జననాన్ని స్మరించుకునే పండగని, ప్రపంచ వ్యాప్తంగా బిలియన్ మంది ప్రజలు ఈ పండగను మతపరంగా జరుపుకుంటారని, మిగతా వారు సాంస్కృతికంగా ఈ పండుగను జరుపుకుంటారని, జీసస్ అంటే శాంతి, సహనానికి ప్రతీకని, ప్రతి ఒక్కరూ శాంతి, సహనం అలవర్చుకుంటే వ్యక్తిగత అభివృద్ధి తో పాటు సామాజికంగా కూడా అభివృద్ధి చెందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శించిన నృత్యాలు, క్రిస్మస్ ట్రీ, విద్యార్థుల ఏసుక్రీస్తు, శాంతా క్లాస్ వేషధారణ అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ

**చొప్పదండి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):**

గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చొప్పదండిలో 40 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ సీఈవో దుర్గ ప్రసాద్ ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు పంపిణీ చేసినట్లు మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి, ప్రాజెక్టు డైరెక్టర్ జోగు పాల్ తెలిపారు. కార్యక్రమంలో ఎం సి ఓ రాజశేఖర్, కైలాసపతి, వెంకటేశం, ఆంజనేయులు, సాయి కృష్ణ, రాజేశం, రమణ, లింగమూర్తి, వినయ్ కుమార్ పాల్గొన్నారు.



## గీతా విద్యాలయం లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**చొప్పదండి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి లోని గీతా విద్యాలయం పాఠశాల లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మేరీ మాత, శాంత క్లాస్ వేషధారణ లో వచ్చి సంబరాలు చేసుకున్నారు. పాఠశాల డైరెక్టర్ లింగారావు కేక్ కట్ చేసి క్రిస్మస్ విశిష్టత గురించి తెలియచేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి లో ముందస్తు క్రిస్మస్ సంబరాలు



**చొప్పదండి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి శ్రీకృష్ణవేణి ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ గురించి వివరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జి. ముకుంద రెడ్డి (సి పి ఎం), యు. శ్రీనివాస్ (సి ఐ టి యు) పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా క్రిస్మస్ ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబరాజు, ఇన్చార్జ్ మేడి శెంబయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోర్బా ఎక్స్‌ప్రెస్ రైలు యధావిధిగా కొనసాగించాలి

### శబరి యాత్రకోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వినతి



**జమ్మికుంట, డిసెంబర్24, ప్రజాజ్యోతి:**

జమ్మికుంట మండల పరిధిలో సుమారు 300 మంది అయ్యప్ప స్వాములు కరీంనగర్ ఎంపీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ని కలిసి కోర్బా ఎక్స్‌ప్రెస్ రైలు యధావిధిగా జనవరి నెలలో నడిచే విధంగా చూడాలని కోరారు..వివరాల్లోకి వెళ్తే జమ్మికుంట ప్రాంత అయ్యప్ప స్వాములు శబరి యాత్రలో భాగంగా జనవరి 5, 9 తేదీలలో మూడు నెలల ముందే కోర్బా ఎక్స్‌ప్రెస్ రైలు టికెట్లు బుక్ చేసుకోగా అనివార్య కారణాలవల్ల ట్రైన్ ను రైల్వే శాఖ రద్దు చేశారని ట్రైన్ ని యధావిధిగా నడపాలని అయ్యప్ప గురు స్వామి గడప నాగరాజు ఆధ్వర్యంలో బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ తో కలిసి వెళ్లి కరీంనగర్ లో వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడి స్వాములకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో స్వాములు సుధాకర్ గురుస్వామి, మణికంఠ స్వామి, రాజశేఖర్ స్వామి, గోపి స్వామి, నిఖిల్ స్వామి, మల్లేష్ స్వామిలు పాల్గొన్నారు..

## శాతవాహనలోని సమస్యలను పరిష్కరించాలని ఎస్ యు, విసికి వినతి

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి,**



జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షులు నర్సింగోజూ శ్రీనివాస్కరీంనగర్,– శాతవాహన విశ్వవిద్యాలయం లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా బీసీ యువజన సంఘాల అధ్యక్షు లు నర్సింగోజు శ్రీనివాస్ ఎస్ యు, వీసీని కలసి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాతవాహన విశ్వవిద్యాలయంలో, ఒక ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాలను త్వరగాతినుపూర్తి చేయాలని కోరమన్నారు . నూతన కోర్సులు ఏర్పాటు చేయాలని అన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సుగా మార్చాలని విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని స్కిల్ డెవలప్మెంట్, పై ప్రత్యేక శిక్షణ అందించాలని కోరడం జరిగిందన్నారు. శాతవాహనలో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని వినతి పత్రం ద్వారా కోరడం జరిగిందన్నారు. వారు సానుకూలంగా స్పందించి ఇప్పటికే రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్ యు కు ఒక ఇంజనీరింగ్ కళాశాల, మంజూరు చేశారని అన్నారు . త్వరలోనే నూతన కోర్సులను కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూపశ్యాం, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల ఉమామహేశ్వర్, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా చెక్కు పంపిణీ

### గాయత్రి బ్యాంక్ సేవలు అభినందనీయం – వొడితల ప్రణవ్

**జమ్మికుంట, డిసెంబర్24, ప్రజాజ్యోతి:**



హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామానికి చెందిన గాడి అనిల్ ప్రమాదవశాత్తు మృతి చెందగా జమ్మికుంట పట్టణంలోని గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్ తమ ఖాతాదారుడైన మృతుడు అనిల్ తండ్రి రవీందర్ కి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కు అందజేశారు..ఈ సందర్భంగా వొడితల ప్రణవ్మాట్లాడుతూ గాయత్రి బ్యాంక్ ఖాతాదారులకు బ్యాంకు సేవలతోపాటు, కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద, మధ్యతరగతి వినియోగదారులకు ప్రమాద బీమా కల్పిస్తున్న బ్యాంకు సిబ్బంది పట్ల హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంకు వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని, 24 గంటల ఏటీఎంలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా ప్రజల అవసరాలు తక్షణమే తీరుస్తుందని అభినందించారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్ మాట్లాడుతూ వినియోగదారులకు తక్కువ వడ్డీకే బంగార ఆభరణాలపై గ్రాము కు అత్యధికంగా 5000 రూపాయలతో రుణాలు అందిస్తున్నామని, రైతులకు వ్యవసాయ రుణాలు కూడా తక్కువ వడ్డీ రేటుకే అందిస్తున్నామని, జమ్మికుంట పరిసర ప్రాంతాలలో 16 సెంటర్లలో వినియోగదారుల సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి పెన్షనర్లకు, ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు, వినియోగదారుల సేవకేంద్రం వద్ద తమ లావాదేవీలు నిర్వహించుకోవచ్చు అని, గాయత్రి బ్యాంకు లో సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కేవలం ఆధార్ కార్డు, పాన్ కార్డ్ తో వచ్చినట్లయితే పాస్ ఫోటోలు జిరాక్స్ లు బ్యాంకు లోనే తీసి సేవింగ్ ఖాతాలు ఓపెన్ చేయబడతాయని, ఈ సదవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని గాయత్రి బ్యాంకు మేనేజర్ ఒద్దుల మహేందర్ తెలిపారు.

## మంత్రి పొన్నంను సన్మానించిన మాజీ డైరెక్టర్ ఎండీ బాబు మియా

### దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీకి బాబుమీయ సేవలు

**చిగురుమామిడి డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**



రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మైనారిటీ సెల్ మాజీ మండల అధ్యక్షులు, వక్ఫ్ బోర్డ్ మాజీ డైరెక్టర్ మొహమ్మద్ బాబుమియా మంగళవారం శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఇందుర్తి గ్రామానికి పలు కార్యక్రమాలకు వచ్చిన మంత్రిని మర్యాదపూర్వకంగా బాబుమియా కలిసినట్లు చెప్పారు. దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని, పార్టీకి సైనికుల్లా పనిచేస్తున్న బాబుమీయాతో మంత్రి ప్రేమపూర్వకంగా మాట్లాడారు. మైనార్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు బాబుమియా పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

### హాజరైన రెండు మండలాల క్రైస్తవ భక్తులు



**జమ్మికుంట, డిసెంబర్24, ప్రజాజ్యోతి:**

జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్ లో మంగళవారం జమ్మికుంట, వీణవంక మండలాల క్రైస్తవ కుటుంబ సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం తరపున తహశీల్దార్ అధికారులు రమేష్ బాబు, శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రిస్మస వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మంకు చెందిన ముఖ్య సందేశాకులు దార రాంబాబు పండుగను ఉద్దేశించి క్రీస్తు యొక్క ప్రేమ సందేశాన్ని క్రైస్తవ భక్తులకు శాంతి సందేశాన్ని బోధించారు..అనంతరం సహపంక్తి బోజనాలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గం క్రైస్తవ అధ్యక్షులు తాళ్లపల్లి జాషువా, జమ్మికుంట వీణవంక మండలాల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్ష కార్యదర్శులు డి రవీందర్, కేవై స్టీఫెన్ రాజు, అశోక్, సత్య రాజు, సీమోను బాబు సిహెచ్ ఆనందం, రెండు మండలాల క్రైస్తవ భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## దుర్గామాత ఆలయ వార్షికోత్సవం



**చొప్పదండి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి దుర్గామాత ఆలయ ప్రథమ వార్షికోత్సవం బుధవారం నిర్వహిస్తున్నట్లు సమ్మక్క సారలమ్మ ఉత్సవ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. గుడి నిర్మాణానికి సహకరించిన దాతలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, అన్నికుల సంఘాలు అమ్మవారిని దర్శించుకొని కృపకు పాత్రులు కావాలని కమిటీ కోరింది.

## ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లకు చివరి తేదీ డిసెంబర్ 30

**చొప్పదండి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):**

ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లకు చివరి తేదీ డిసెంబర్ 30 అని కోఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ చదవలేకపోయామని బాధపడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు చొప్పదండి ఎక్సలెంట్ హై స్కూల్ లోని అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

# శాసన మండలిలో నిరుద్యోగుల గొంతుకనవుతా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్.ప్రసన్న హరికృష్ణ






**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 24, ప్రజాజ్యోతి,**

మంగళవారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ కామారెడ్డి జిల్లా లో పర్యటించడం జరిగింది.పర్యటన లో భాగంగా వాకర్స్ ను,పాఠశాలలను,జూనియర్ కాలేజీ లను, డిగ్రీ కాలేజీ లను బార్ అసోసియేషన్ ప్రతినిధులను లైబ్రరీ లను సందర్శించి వందలాది పట్టబద్రులను కలిసి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ.ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి గా తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయడం లో కృషి చేశానని తెలియజేయడం జరిగిందనీ తెలిపారు.ఉద్యోగుల, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడానికి నా 19ఏళ్ల సర్వీస్ ను వదులుకొని ఎమ్మెల్సీ గా మీకు సేవ చేయడానికి మీ ముందుకు వస్తున్నానని మీ అందరి ఆశీర్వాదంతో శాసన మండలి లో నిరుద్యోగుల గొంతుక నవుతానని మార్చ్ లో జరగబోయే శాసన మండలి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, మీకు తెలిసిన పట్టభద్రులతో వేయించి భారీ మెజారిటీ తో నన్ను గెలిపించాలని సవినయంగా కోరారు.ఈ కార్యక్రమంలో ప్రసన్న హరికృష్ణ తో తుమ్మ రమేష్, విట్టల్ యాదవ్,సలాం, పరమేష్, ప్రవీణ్, శ్రీనివాస్, సుదర్శన్,ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ గంటలోపే అందజేత




**జమ్మికుంట, డిసెంబర్24,ప్రజాజ్యోతి:**

జమ్మికుంట పట్టణంలోని ఓ మిల్లులో పని చేసే మహారాష్ట్రకు చెందిన లక్ష్మీ అనే మహిళ మంగళవారం వారసంత లో తన సెల్ ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వెంటనే లొకేషన్ ద్వారా పోలీసులు ఫోన్ కనుక్కొని మహిళకు అందించారు. ఫిర్యాదు ఇచ్చిన 20నిమిషాలలో మొబైల్ ఫోన్ బాధితురాలు కు అందించిన పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా వివేకానంద పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు




**సుల్తానాబాద్ డిసెంబర్ 24(ప్రజాజ్యోతి)**

సుల్తానాబాద్ మండలం కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్ హాజరై మాట్లాడుతూ కులమతాలకు అతిథిగా సాంప్రదాయాన్ని ముందుకు తీసుకపోతూ క్రిస్మస్ వేడుకలు విద్యార్థులతో ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సుజాత ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి జూనియర్ కళాశాల ఇన్చార్జి రజిత తో పాటు ఆధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## స్రవంతి కళాశాలలో పెరియార్ రామస్వామి వర్ధంతి వేడుకలు




**జమ్మికుంట, డిసెంబర్24,ప్రజాజ్యోతి:**

జమ్మికుంట పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాలలో పెరియార్ రామస్వామి 51వ వర్ధంతి సందర్భంగా భారత నాస్తిక సమాజం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు... భారత నాస్తిక సంఘం బాధ్యులు జీడీ సారయ్య, మానవ హక్కుల వేధిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ విలువల పేరుతో బానిసత్వానికి బాటలు వేసి సామాజిక వివక్షతకు కారకులైన సామాజిక న్యాయ వ్యతిరేక శక్తులకు ఎదురొడ్డి అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి పెరియార్ రామస్వామి అని కొనియాడారు..ఈ సమాజంలో స్త్రీ కూడా పురుషునికి ఏమాత్రం తీసిపోదని స్త్రీల న్యాయపరమైన హక్కుల కొరకు ఆనాడే పోరాటం చేసిన మహనీయుడు పెరియార్ అని తెలిపారు. అట్టడుగు వర్గాల సామాజిక న్యాయం సర్వ మానవాళి ఆత్మ గౌరవం కొరకు అహర్నిశలు పాటుపడిన ఆదర్శమూర్తి పెరియారు రామస్వామి అని అన్నారు. వారి భావాలు సజీవంగా నిలిచే విధంగా ముందుకు తీసుకపోవాల్సిన బాధ్యత నేటి తరంపై ఎంతో ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమములో కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటేలో అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న మాస్టర్ నవీన్



**మెట్ పల్లి, డిసెంబర్ 24, ప్రజా జ్యోతి:**

రానున్న జనవరి నెల 18, 19, 20, 21, 22 తేదీలలో 5 రోజుల పాటు గచ్చిబౌలి స్టేడియం హైదరాబాదు లో జరగనున్న 50 వ అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షా మరియు టోర్నమెంట్ 2025 జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు, రాపోలు సుదర్శన్ మాస్టర్, రాష్ట్రా టెక్నికల్ డైరెక్టర్ దయానంద్ అధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షకు ఇటీవలే హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ పరీక్షలో సంస్థాన్ బండాలింగాపుర్ గ్రామానికి చెందిన యటకర్ల నవీన్ ఎంపికయ్యారని జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ తెలిపారు. ఈ అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షా కార్యక్రమానికి జపాన్ దేశం నుండి విచ్చేయనున్న నలుగురు మాస్టర్ల సమక్షంలో నిర్వహించనున్నారు. వివిధ దేశాల నుండి కరాటే క్రీడాకారులు ఈ బ్లాక్ బెల్ట్ పరీక్షా, టోర్నమెంట్ పోటీలకు హాజరుకానున్నారు.బ్లాక్ బెల్ట్ పరీక్షా నిర్వహణ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు పవణ్ కళ్యాణ్, విశ్వంత్ లు పాల్గొన్నారు.

## జగిత్యాలలో జరిగే మహాసభను జయప్రదం చేయండి

**మెట్ పల్లి, డిసెంబర్ 24, ప్రజా జ్యోతి:**

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 27న జగిత్యాలలో జరిగే మహాసభను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్ కోరారు. కోరుట్ల పట్టణంలోని పురపాలక సంఘంలోని పారిశుద్ధ కార్మికుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రధానంగా కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని కాంటాక్ట్ కార్మికులందరినీ పర్మిట్ చేయాలని గత కొన్ని ఏళ్లుగా పోరాటాలు చేసిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల పక్షాన ఉండి నిరంతరం పనిచేసే మున్సిపాలిటీ కార్మికులకు ప్రభుత్వ పరంగా వేతనంతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు చర్చించుటకు మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రాష్ట్ర మహాసభలు ఈనెల 28న హైదరాబాదులో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని అలాగే జగిత్యాల జిల్లా మహాసభ ఈనెల 27న జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభకు మెట్టుపల్లి,



కోరుట్ల జగిత్యాలతో పాటు రాయి కాల్, ధర్మాపురి పట్టణంలోని మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారి యొక్క సభ్యత్వాన్ని పునర్ధించుకోవాలని ఈ మహాసభ పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా పట్టణ కార్యదర్శి ఎన్.ఎం రాధా ఏఐటిసి నాయకులు పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది అధ్యక్షులుగా చిట్యాల నవీన్ ప్రధాన కార్యదర్శిగా రాగుట్ల సాయికుమార్, కోశాధికారిగా ఎర్ర రాజకుమార్, కార్యదర్శి చిట్యాల, రాజనర్సయ్య, మోతే చంద్రప్రకాష్ కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి, సుగుణ, భారతి, కనుకవ్వ గంగారం, అశోక్, సాయినాథ్ తెడ్డు సాయిలు, తదితరులను ఎన్నుకున్నారు.

## ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి రైతు మృతి

**జమ్మికుంట, డిసెంబర్ 24,ప్రజాజ్యోతి :**

వీణవంక మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన కొయ్యడ మొగిలి అనే రైతు ప్రమాదవశాత్తు వ్యవసాయ బావి లో పడి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, స్థానికుల సమాచారం మేరకు ఉదయం వరి నారుమడికి నీరు పెట్టడానికి వెళ్లగా మోటర్ సరిగా నీళ్ళు పోయాకపోవడం తో మోటార్ మరమ్మతులు చేస్తూ తాడు లాగుతున్న క్రమంలో కాలు జారీ బావిలో పడి మృతి చెందినట్లు అటుగా వెళ్తున్న తోటి రైతులు గమనించి కుటుంబ సభ్యులకు తెల్పగా భావిలో నుండి మృతదేహానికి బయటకు తీశారు..



### అరిగెల రాజశేఖర్ జన్మదిన సందర్భంగా
# రక్తదానం చేసిన యువకులు

**మెట్ పల్లి, డిసెంబర్ 24, ప్రజా జ్యోతి:**

ప్రముఖ వ్యాపార వేత్త, సీనియర్ జర్నలిస్టు అరిగెల రాజశేఖర్ జన్మదిన సంధర్భంగా గద్దల భరత్, పొట్ట కార్తికేయ లు మెట్ పల్లిలోని రాధాన్య బ్లడ్ బ్యాంక్ లో రక్త దానం చేశారు. అనంతర స్నేహితులు ఆసుపత్రిలో అరటి పండ్ల పంపిణీ చేసారు. ఈ సంధర్భంగా పలువురు వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అవుట్ల లక్ష్మన్ కంభ



సురేష్, సొమిడి శివ, విశ్వ, బడే పవన్, , గద్ధల భరత్, తదితరుల ఉన్నారు.

## అసిస్టెంట్ డైరెక్టర్ అధికారి ని మర్యాద పూర్వకముగా కలిసిన తపస్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి



**ధర్మపురి (డిసెంబర్ 24)ప్రజా జ్యోతి:**

డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాదులో అసిస్టెంట్ డైరెక్టర్ అధికారి అయిన శివకృష్ణకుటుంబసమేతంగాధర్మపురిలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించడం జరిగింది. తపస్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి రొట్టెశ్రీనివాస్అసిస్టెంట్ డైరెక్టర్ అధికారినిమర్యాదపూర్వకముగా కలిసి స్థానిక దైవం లక్ష్మీ నరసింహ స్వామి వారి యొక్క చిత్రపటాన్ని బహుకరించడం జరిగింది.

## అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి వ్యాఖ్యలను ఖండించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల అర్బన్, డిసెంబర్ 24, ప్రజా జ్యోతి**

లోక్ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత శ్రీ బాబా సాహెబ్ అంబేద్కర్ పై చేసిన విమర్శలకు నిరసనగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పిలుపు మేరకు మంగళవారం రోజున జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి గారి నివాసం ఇందిరా భవన్ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీ లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మరియు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జువ్వాడి నర్సింగరావు గారు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ గారు,జిల్లా యూత్ కాంగ్రెస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.మొదటగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారిపైన కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోనీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని,దేశ ప్రజలు అంబేద్కర్ ను భగవంతుని స్వరూపంగా భావిస్తారనీ,ఉన్నతస్థాయి పదవిలో ఉండి అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా కించపరిచే విధంగా మాట్లాడడం చాల బాధాకరమైన,ప్రజాస్వామ్య వాదులు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ వ్యతిరేకుల తీరును ఖండించాలనీ,వివిధ కులమతాలు సంస్కృతులు భాషలతో ఉన్న భారతదేశాన్ని ఐకమత్యంగా ఉంచి రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడు అంబేద్కర్ గారనీ,దేశానికి మార్గం చూపిన మహనీయుడు అంబేద్కర్ గారని, బడుగు బలహీన వర్గాలకు అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం తపించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ గారని,ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక విగ్రహాలు ఉన్న మహనీయుడు అంబేద్కర్ గారనీ,వారి ఆశయాలు సాధనకు,స్ఫూర్తి కోసమే విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు



# వేతనాలకై ఎదురుచూపులు

**వేతనాలు అందక 1962 సిబ్బంది వెతలు**

**దిన దిన గండంగా కుటుంబ పోషణ**

**1962 సిబ్బందిపై ప్రభుత్వం శీతకన్ను**

**వేతనాలు వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని వేడుకోలు**

**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 24, ప్రజాజ్యోతి:**



ప్రభుత్వ నిబంధనలు ప్రకారం విధులు నిర్వర్తిస్తూ మూగజీవాలకు వైద్య సేవలు అందిస్తూ న్న ఉద్యోగులకు నెల నెలా వేతనాలు సక్రమంగా అందకపోవడంతో కుటుంబ పోషణకై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూగజీవాల సేవలో ముందుంటారు కానీ వారు అందిస్తున్న సేవలపై ప్రభుత్వం శీతకన్ను చూపిస్తుందని 1962 సిబ్బంది కన్నీటిపర్యంతమవుతున్నారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 1962 పశుసంచార వాహన సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో మూగజీవాల ప్రాణాలు నిలుపుతున్న సిబ్బందికి మాత్రం చాలి చాలని జీతాలతో అది కూడా ఎప్పుడు వస్తుందో తెలియక అర్ధాకలి తో అలమటిస్తున్నారు. ప్రభుత్వం సిబ్బంది జీతాల నిధులను విడుదల చేయక పోవడంతో కుటుంబ పోషణ రోజు రోజుకు భారంగా మారుతుందని సిబ్బంది వాపోతున్నారు. 1962 పశు సంచార వాహన సేవల్లో పశు వైద్యులు పారామెడిక్,సహాయకులు,డ్రైవర్ లు సేవలు అందిస్తుండగా సిబ్బందికి గత నాలుగు నెలలుగా వేతనాలు లేక ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతున్నారు. క్షేత్రస్థాయిలో మూగజీవాలకు సేవలు అందిస్తున్న ప్రజల నుండి అభినందనలు తప్ప ప్రభుత్వం నుండి నిధులు అందక సిబ్బంది వేతనాలు మాత్రం అందడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 1962 మూగజీవాల సేవల ను పటిష్టంగా అమలుపరిచి క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి సిబ్బందిని ఆదుకోవాలని కోరారు. గతంలోమెరుపు సమ్మె కు పిలుపునివ్వడం తో ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని ప్రజా ప్రభుత్వం మీద నమ్మకంతో సిబ్బంది కుటుంబ పోషణ భారం అవుతున్న సేవలు మాత్రం నిబద్ధతతో చేస్తున్నామని ప్రభుత్వం స్పందించి తక్షణమే నిధులను విడుదల చేయాలని సిబ్బంది కోరారు.

**నిధులు విడుదల చేయక పోతే మెరుపు సమ్మెకు వెళ్తాం: 1962 వైద్యులు మాళవిక పారావేట్ పాల్**

ప్రభుత్వం 1962 సంచార పశు వైద్య సేవలకు 18 నెలలు గా నిధులు విడుదల చేయలేదని, పథకం ప్రారంభం నుండి ఇప్పటివరకు సిబ్బందికి ఇంక్రిమెంట్లను ప్రకటించలేదని తక్షణమే నిధులు విడుదల చేసి జీతాల పెంపు చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా సిబ్బంది మెరుపు సమ్మెకు దిగుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎంఎల్ సి జీవన్ రెడ్డి లను కలిసి వినతి పత్రం అందచేసిన అల్లీపూర్ గ్రామస్తులు

**జగిత్యాల అర్బన్, డిసెంబర్ 24, ప్రజా జ్యోతి**



అల్లిపూర్ గ్రామస్తులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి వినతి పత్రం అందజేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారి నివాసం ఇందిరా భవన్ లో అల్లిపూర్ గ్రామ ప్రజలు అల్లిపూర్ మండలం కావాలని కోరారు.అల్లిపూర్ మండలం కావాలని గతంలో రోడ్డు పై బైఠాయించి ధర్నా చేసిన అల్లిపూర్ మండలంగా ప్రకటించ లేదు సానుకూలంగా స్పందించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని అతిపెద్ద రెవెన్యూ గ్రామం అల్లీపూర్ అల్లిపూర్ రెవెన్యూ గ్రామ పరిధి అల్లీపూర్ తో పాటుగా కిష్టంపేట్ సింగారావుపేట్ శ్రీరామ్ నగర్ కుర్మపల్లి అయోధ్య అన్ని గ్రామాలకు విస్తరింపబడి ఉంది జనాభా ప్రాతిపదికన కూడా మొత్తం మండలం లోనే అతిపెద్ద గ్రామం అల్లిపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ SSC ఎగ్జామ్ బోర్డ్ కలిగి ఉన్నది దానితో పాటు మహాత్మ గాంధీ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కళాశాల నెలకొల్పబడి ఉంది ప్రాథమిక ఆరోగ్యానికి సంబంధించి సబ్ సెంటర్ ఉన్నది పశు వైద్య సబ్ సెంటర్ ఉన్నది అల్లిపూర్ తో పాటు చుట్టుపక్కన గ్రామాలతో కలుపుకొని బ్యాంక్ సౌకర్యం కలిగి ఉన్నది రైతులకు సంబంధించిన KDCCB కోపరేటివ్ బ్యాంక్ కూడా ఉన్నది అల్లిపూర్ లో ఉన్నన్ని సౌకర్యాలు కొన్ని మండలాలలో లేవు అని అన్నారు అల్లిపూర్ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయడంతోని ప్రభుత్వంపై అదనంగా పడేటువంటి భారం ఉండదు కేవలం ఒక రెవెన్యూ కార్యాలయం ఏర్పాటు పంచాయతీ రాజ్ కార్యాలయం ఏర్పాటు చేయడమే ప్రభుత్వంపై పడేటువంటి భారం అని గుర్తించవచ్చు ప్రతి మండలానికి 5 ఎంపిటిసిలు ఉండాలని ప్రభుత్వం భావిస్తున్నది కానీ అల్లీపూర్ కు 8 ఎంపీటీసీలు కలిసి వస్తున్నాయి 8 ఎంపీటీసీలతో రూపొందించుకునేటువంటి అతి పెద్ద మండలంగా భావించాలి వాస్తవంగా గత ప్రభుత్వం మండలాల రూపకల్పనలో ఏర్పాటు చేసే సమయంలో ఏర్పాటు చేస్తామని పేర్కొని నూతన మండలాలు ఏర్పాటు చేసే సమయంలో ధర్మపురి నియోజకవర్గంలో వెల్గటూర్ నుండి ఎండపల్లి వేరు చేశారు మేడిపల్లి నుండి భీమారం వేరు చేశారు కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం నుండి బండలింగాపూర్ వేరు చేశారు ప్రతి నియోజకవర్గానికి ఒక మండలాన్ని ఏర్పాటు చేశారు జగిత్యాల జిల్లాలోనే ధర్మపురి కోరుట్ల జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి లోని భీమారం వేరు చేశారు ఇప్పటి పాలకులు మన రాయికల్ అల్లిపూర్ గ్రామాన్ని విస్మరించి ఏర్పాటు చేయలేదు నూతన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఒక ప్రజా ప్రభుత్వంగా ప్రజా అభిప్రాయానికి అనుగుణంగా పాలన కొనసాగాలని భావనతోని స్థానిక సంస్థలలో బలహీన వర్గాలకు రిజర్వేషన్ సౌకర్యాలను పెంపొందించాలని గత ప్రభుత్వ హయాంలో బలహీన వర్గాల రిజర్వేషన్ ఉమ్మడి రాష్ట్రం లోపల 33% కలిగి ఉండేది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వంలో 33% శాతాన్ని 22% శాతానికి కుదించారు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ పెంచాలని ఆలోచన చేస్తారు కానీ గత ప్రభుత్వం దానిని కుదించారు నూతన ప్రజా ప్రభుత్వం దీనిపై దృష్టి కేంద్రీకరించి బీసీలకు గతంలో స్థానిక సంస్థలలో ఏ రిజర్వేషన్ కల్పించారో ఆ రిజర్వేషన్ సౌకర్యం మళ్లీ పెంపొందించే విధంగా చర్యలు చేపట్టాలన్న భావనతో ప్రభుత్వం కులగనన చేపడుతుంది స్థానిక సంస్థలలో రిజర్వేషన్ సౌకర్యం పెంపొందించాలన్న బావలతోనే కులగణన చేపడుతున్నారు అల్లిపూర్ మండలం చేయడానికి ఇక్కడ ఉన్నటువంటి అన్ని వసతుల దృశ్య అన్ని మౌలిక సదుపాయాలు కలిగి ఉండడంతోని అల్లిపూర్ విస్తరించే అవకాశం ఉన్నది గతంలో నేను రాయికల్ ప్రయాణిస్తున్న సమయంలో అల్లిపూర్ గ్రామస్తులు మండలం కావాలని రోడ్డుపై ధర్నాకి కూర్చోవడంతో గమనించిన నేను కూడా మీలో ఒక్కడిగా ధర్నాలో పాల్గొన్నాను ఆ సమయం లోనే అప్పటి గత ప్రభుత్వానికి అల్లీపూర్ మండలంగా ఏర్పాటు చేయాలని లేక రాశాను ఈరోజు కూడా నూతన ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖ రాస్తాను నాకున్న చొరవతో రాయికల్ మండలంగా ఏర్పాటు కావడానికి చొరవ చూపిస్తాను అని అన్నారు .

# గరం గరంగా...
# దిశ సమావేశం...

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 24, (ప్రజాజ్యోతి)**

వందల, వేల కోట్ల నిధులిస్తున్నా ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాటన్ లేదంటారు. మందుల్లేవంటారు. ఎక్స్ రే మిషన్ కరాబైందంటారు? దశాబ్దాలు మారినా సర్కార్ ఆసుపత్రుల తీరు మారదా అని పేదలకు రోగమొస్తే ఏకైక దిక్కు ప్రభుత్వ ఆసుపత్రులే కదా వీటి తీరు మారకపోతే వాళ్లు ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందేనా, రోజూ పత్రికల్లో వార్తలొచ్చినా మీరు చలించరా, అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మారాల్సిందేనని, లేనిపక్షంలో తగిన చర్యలు తప్పవని హెచ్చరికలు పంపారు. నేషనల్ హెల్త్ మిషన్ నియామకాల్లోనూ భారీ ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయని వచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో ఎంక్వేరీ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. మోదీ ప్రభుత్వం అర్హులందరికీ ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇస్తూ... కట్టెల పొయ్యి బాధ లేకుండా చేస్తుంటే... వందలాది మంది పిల్లలు చదువుకునే పాఠశాలల్లో కట్టెల పొయ్యిపై వంట చేస్తూ వారి ఆనారోగ్యాలను దెబ్బతీయడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ఇకపై కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో ప్రయోగాత్మకంగా గ్యాస్ స్టవ్ పై మధ్యాహ్న భోజనం వండి పెట్టాలని ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ 'దిశ' సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండున్నర గంటలపాటు వాడివేడిగా సమావేశం జరిగింది. వివిధ శాఖలపై కేంద్రమంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు. ఆయా శాఖలలోటుపాట్లపై చర్చించారు. అధికారుల నిర్లక్ష్యంపై ఎప్పటికప్పుడు చురకలు అంటించారు. ఈ సందర్భంగా కొన్ని శాఖలపై కేంద్ర మంత్రి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ కింద రూ.398 కోట్లు మంజూరు చేసినా పనులు ఎందుకు ఆలస్యమవుతున్నాయన్నారు. యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఎందుకు సమర్పించలేదన్నారు. మీరు యూసీ సమర్పించకపోవడం వల్లే కేంద్రం మిగిలిన నిధులు మంజూరు చేయడం లేదు. మీరు ఎంత తొందరగా యూసీ సమర్పిస్తే అంత తొందరగా మిగిలిన రూ.70 కోట్ల నిధులను మంజూరు చేయిస్తానన్నారు. అట్లాగే అట్లాగే కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న రోడ్డు పనుల్లో ఏది స్మార్ట్ సిటీ నిధులతో చేస్తున్నారో, ఏది నియోజకవర్గ అభివృద్ధి నిధి(సీడీఎఫ్) కింద చేస్తున్నారో ప్రజల్లో గందరగోళం నెలకొంది. మంగళ్ వాడలో నిర్మిస్తున్న రోడ్డును మధ్యలో ఆపేశారు. ఇదేందంటే ఒకరేమో స్మార్ట్ సిటీ నిధులన్నారు. ఇంకొకరేమో సీడీఎఫ్ నిధులు విడుదల కాలేదన్నారు. ఇది కరెక్ట్ కాదన్నారు. స్మార్ట్ సిటీ నిధులతో ఏయే పనులు చేపడుతున్నారు? సీడీఎఫ్ నిధులతో ఏ పనులు చేపడుతున్నారో పూర్తి స్థాయిలో వివరాలు ఇవ్వండి. అట్లాగే నగరంలో చేపట్టిన రోడ్లు చాలా వరకు మధ్యలోనే ఆగిపోయాయి. కాబట్టి ఇకపై కొత్తగా రోడ్ల నిర్మాణాలను మంజూరు చేయకండన్నారు. పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులన్నీ పూర్తయిన తరువాతే కొత్త రోడ్లను మంజూరు చేయండి. కొత్త రోడ్లు, పనులకు సంబంధించి అవసరమైతే కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు నేను సిద్ధంగా ఉన్నానన్నారు.

### వైద్యశాఖపై...

కరీంనగర్ జిల్లాకు సంబంధించి నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.7 కోట్లు, ఈ ఆర్థిక సంవత్సరంలో 5.29 కోట్లు ఖర్చు చేశామన్నారు? ఆ నిధులను దేనికి ఖర్చు పెట్టారు. ఆ వివరాలు ఎందుకు ఇవ్వలేదన్నారు. కేంద్రం నుంచి అందే ప్రతి పైసాకు పక్క లెక్క ఉండాల్సిందే. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కడా చూసినా, ఏ పత్రికల్లో చూసినా కాటన్ లేదు, మందుల్లేవు, సూదుల్లేవు, ఎక్స్ రే మిషన్ పాడైంది. రోగులు అల్లాడుతున్నారని రోజూ వార్తలు వస్తున్నా మీరు చలించరా అని, దశాబ్దాల తరబడి వార్తలొస్తున్నా పట్టించుకోరా? గతంలో జిల్లా ఆసుపత్రి నిధుల గోల్మాల్ విషయంలో చాలా ఆరోపణలు వచ్చాయి. కరీంనగర్, సిరిసిల్ల జిల్లా ఆసుపత్రుల పరిస్థితి మరీ ఘోరంగా తయారైంది. నిధుల గోల్ మాల్ పై అనేక ఆరోపణలు వస్తున్నాయి. మీరెందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. కరీంనగర్ ఆసుపత్రిలో ఎక్స్ రే మిషన్ ఉన్నా పనిచేయనియ్యరు. చిన్న రేపేర్ చేస్తే బాగైతదని తెలిసి దానిని మూలన పడేసి రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు పంపుతున్నారు? సర్కార్ ఆసుపత్రులకు వచ్చేదే పేదలు వాళ్ల దగ్గర డబ్బులుండవు. అట్లాంటోళ్లపై భారం మోపితే ఎట్లా ఆగ్రహం వ్యక్తం చేశారు.

నా బర్త్ డే రోజున రూ.4 కోట్ల మెడికల్ పరికరాలను, అంబులెన్సులను అందజేస్తే... చిన్న రిపేర్ వచ్చిందని అంబులెన్సులను మూలన పడేశారు... అసలేమనుకుంటున్నారు? మళ్లీ 'దిశ' సమావేశం నిర్వహించే నాటికి ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మారిపోవాలి? కాటన్ లేదని, మందుల్లేవని, ఎక్స్ రే మిషన్ లేదనే ఫిర్యాదులు రావొద్దు. అవసరమైతే కొత్త ఎక్స్ రే మిషన్ ను కరీంనగర్ ఆసుపత్రికి అందిస్తా... అట్లాగే టీ హబ్ లో నిర్వహించే ల్యాబ్ పరీక్షల నిధులన్నీ కేంద్రానివే. కానీ టీ హబ్ బోర్డుపై మాత్రం ప్రధాని ఫోటో ఉంచరు? ఇదేం పద్దతి? అధికారుల పద్దతి మారాలి. ఇకపై టీ హబ్ లపై ప్రధాని ఫోటో తప్పనిసరిగా ఉండాల్సిందే. లేకుండా చర్యలు తప్పవు. గత ఐదారేళ్లుగా నేషనల్ హెల్త్ మిషన్ నిధులతో చేపడుతున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నియామకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నారు. ఎవరో లీడర్ చెప్పారని, లంచం తీసుకుని అర్హత లేనోళ్లకు, నాన్ లోకల్ కు ఉద్యోగాలు కట్టబెట్టినట్లు నాకు ఫిర్యాదులు వచ్చాయి. అర్హులను పక్కనపెట్టి అర్హత లేనోళ్లకు ఉద్యోగాలివ్వడం సహించరాని విషయం. రోజ్ గార్ మేళా ద్వారా కేంద్రం 9.25 లక్షలు ఉద్యోగాలను ఏ చిన్న అవినీతి, అక్రమాలకు తావులేకుండా భర్తీ చేశాం. మీకెందుకు ఇది చేతకావడం లేదు? వెంటనే గత ఐదేళ్లలో ఈ నియామకాలకు సంబంధించి ఎన్ని దరఖాస్తులొచ్చాయి? ఎంత మందిని ఏ ప్రాతిపదికన ఉద్యోగంలోకి తీసుకున్నారనే పూర్తి వివరాలివ్వండి. కలెక్టర్ గారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి వారం రోజుల్లో నివేదిక ఇవ్వండి. బాధ్యులపై ఏం చర్యలు తీసుకున్నారో వివరాలివ్వండన్నారు. కనీసం వారికైనా చెప్పండి ఇది సెంట్రల్ ఫండ్ మోడీ గారు ఇస్తున్నారని.. ఎలాగూ మీరు ప్రధానమంత్రి మోదీ గారి ఫోటోలు ఎక్కడా కనిపించనియ్యరు. రాష్ట్రీయ బాలస్వస్త్య కార్యక్రమం పాఠశాల విద్యార్థుల ఆరోగ్యస్థితిగతులను తెలుసుకోవడానికి ఉన్న టీంలు పనిచేస్తున్నాయా? ఇవన్నీ కేంద్ర నిధులతో నడిచేవే. వీళ్లు సీరియస్ గా పనిచేస్తలేరు. కేంద్ర నిధులతో నడుస్తున్న వాహనాలను పర్సనల్ గా వాడుకుంటున్నట్లు నా ద్రుష్టికి వచ్చింది. మీరేమో వాహనాలకు జీపీఎస్ ఉంటుందంటున్నారు. మరి రోజూ మానిటరింగ్ చేస్తున్నారా? చేస్తే ఎవరెవరు ఎక్కడికి పోతున్నారు? ఆ డేటా ఇవ్వండి.. ఫీల్డ్ లో ఉంటే అభినందిస్తా... లేకుంటే మీపై యాక్షన్ తీసుకుంటా.

### విద్యాశాఖపై....

విద్యార్థుల్లో నైపుణ్యతను పెంచేందుకు ప్రభుత్వ ,పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ను ఏర్పాటు చేసి ఒక్కో పాఠశాలకు కేంద్రం నుంచి నిధులిస్తే... రెండు, మూడు స్కూల్స్ లో మినహా మిగిలిన వాటిల్లో ఆశించిన ఫలితాలు రావడం లేదు. అసలు ఎంతమంది విద్యార్థులు ల్యాబ్ లో ప్రయోగాలు చేపడుతున్నారు.? వాళ్ళ పెర్ఫార్మెన్స్ ఎట్లుంది? ఆ నిధులను పక్కాగా వాడుతున్నారా అని(అధికారుల నుండి సమాధానం రాకపోవడంతో ఆ డబ్బులన్నీ ఊరికే ఖర్చు చేశారా? సైన్స్ అవేర్ నెస్ ప్రోగ్రామ్స్ చేయరా? డీఈవో ఏం చేస్తున్నారు? మీరు ఎన్నింటిని విజిట్ చేశారన్నారు. ఇకనైనా పనితీరు మార్చుకోవలని. కేంద్ర నిధులు సక్రమంగా ఖర్చయ్యేలా బాధ్యతతో పనిచేయండన్నారు. మధ్యాహ్న భోజన పథకం (మిడ్ డే మిల్)లో గుడ్లు ఇవ్వడం లేదని నిత్యం వార్తలొస్తున్నాయి. నిజానికి వారానికి 3 గుడ్లు పెట్టాలి. కానీ అరటి పండుతో సరిపెడుతున్నట్లు నా ద్రుష్టికి వచ్చింది. ఎందుకిలా జరుగుతోంది(గుడ్డు ధర పెరిగినందున గుడ్డు ఇవ్వలేకపోతున్నట్లు అధికారులు చెప్పడంతో ఆ విషయాన్ని ఇప్పటిదాకా మా ద్రుష్టికి ఎందుకు తీసుకురాలేదన్నారు. ఈ అంశాన్ని కేంద్రం ద్రుష్టికి తీసుకెళతాం.. అట్లాగే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈ దేశంలో ఎవరూ పొగబారిన పడి బాధలు పడకూడదనే ఉద్దేశంతో పేదలందరికీ ఉచితంగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్నారు. రెండు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా 'గ్యాస్ స్టవ్'పై భోజనం వండి పెట్టలని సూచించారు. దీనిపై రెండు జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక ద్రుష్టి సారించండి. 15 నుండి 20 రోజుల్లో పూర్తి స్థాయిలో దీనిని అమలు చేసి తీరాల్సిందేనని అన్నారు. సమగ్ర శిక్షా అభియాన్(ఎస్ ఎస్ ఏ) కార్యక్రమాలకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులిస్తున్నా... ఆశించిన ఫలితాలు రావడం లేదు. ఈ ఏడాది సిరిసిల్ల జిల్లాకు 28 కోట్ల 62 లక్షలు ఇస్తే... 8 కోట్ల 55 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టారు? మిగిలిన నిధులు ఎందుకు ఖర్చు పెట్టలేదు. అసలు ఆ నిధులు మీ వద్దే ఉన్నాయా? డైవర్ట్ చేశారా? రాష్ట్ర వాటా నిధులు విడుదల చేశారాఅని అన్నారు. ఆ వివరాలన్నీ పంపండి. ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్ ఉద్యోగులకు సక్రమంగా వేతనాలిస్తున్నారా? మరి వాళ్లెందుకు ఆందోళన చేస్తున్నారు? వాళ్లని సముదాయ కూడా ఎందుకు ఇవ్వడం లేదు? చదువు చెప్పాల్సినోళ్లు రోజుల తరబడి రోడ్డెక్కితే..పిల్లలకు చదువెవరు చెబుతారు? వాళ్లకు అర్ధమయ్యేనచ్చచెప్పి వారి సమస్యలను పరిష్కరించేందుకు ఏం చేయాలో ఆలోచించి చర్యలు తీసుకోండి, సర్కారీ బడుల్లో చదివే పిల్లలకు రవాణా ఖర్చులు ఇస్తున్నాం. కానీ ప్రజలకు వాటి గురించి అవగాహన కల్పించరు. అసలు పిల్లలకు రవాణా పైసలిస్తన్నారా? ఇస్తే ఆ వివరాలు వెంటనే పంపండన్నారు. పీఎం శ్రీ ( ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకంలో భాగంగా కరీంనగర్ జిల్లాలో 13, సిరిసిల్ల జిల్లాలో 11 స్కూల్స్ ఎంపిక చేసి రూ.52 లక్షలు విడుదల చేసినం. వాటిని దేనికి ఖర్చు చేశారన్నారు. ఒకవేళ ఖర్చు చేయకుంటే వేటి కోసం ఖర్చు చేస్తారో రిపోర్ట్ నాకు ఇవ్వండి. పీఎం శ్రీ పథకం కింద ప్రతి ఏడాదికి 40 లక్షల రూపాయిల చొప్పున నిధులు ఐదేళ్లపాటు అందుతాయి. ఈ నిధులను పక్కాగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వాడితే బాగుంటుంది. ఆ నిధులను సక్రమంగా ఖర్చు చేస్తే ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలే మారిపోతాయనే సంగతిని గుర్తుంచుకోండి ఈ నిధులు వేరే వాటికి డైవర్ట్ కాకుండా కలెక్టర్లు బాధ్యత వహించాలన్నారు.



### రోడ్లు, వంతెనలు

పీఎంజీఎస్ వై(ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ) పథకంలో భాగంగా సిరిసిల్ల జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో 12 రోడ్ల (80కి.మీలు) నిర్మాణం కోసం రూ.46 కోట్లు మంజూరు చేసినం. ఇందులో ఒకటే వర్క్ పూర్తయింది. మిగిలినవి ఎందుకు పూర్తి చేయలేకపోయారన్నారు. అసలు ఎన్ని నెలల్లో పూర్తి చేయాలి? కరీంనగర్ లో కూడా అదే పరిస్థితి. అగ్రిమెంట్ ప్రకారం నిర్ణీత గడువులోగా ఎందుకు పూర్తి చేయడంలేదు. అట్లాగే కరీంనగర్ పార్లమెంట్ కు సంబంధించి 2021-22 సంవత్సరానికి 150కి.మీల మేరకు 219 కోట్లతో 16 రోడ్లు శాంక్షన్ చేయించిన. ఇందులో ఒకటి రెండు తప్ప 18 నెలల గడువు తీరినా ఎక్కడా ప్రోగ్రెస్ లేదు. కారణమేంతని అడిగారు. 2022-23కి సంబంధించి 107 కోట్లతో 4 రోడ్లు (57కి.మీలు) శాంక్షన్ చేయించిన. వాటి ప్రోగ్రెస్ కూడా పెద్దగా లేదు ఎందుకు ఆలస్యమైతోంది? ఏళ్ల తరబడి ప్రజలు అల్లాడుతున్నా పట్టించుకోకుంటే ఎట్లా అని అన్నారు.

### సంక్షేమంపై....

బేటీ బచావో,బేడీ పడావో, పోషక్ అభియాన్ సహా కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించండి. బేటీ బచావో పథకం విషయంలో గతంలో రెండేళ్ల కింద చేయని పనులకు బిల్లు పెట్టిన ఉదంతాలు మీడియాలో వచ్చిన విషయం మీకు తెలిసిందే. అప్పట్లో విచారణ చేపట్టి కొందరిపై చర్యలు తీసుకున్నాము. ఈసారి ఈ కార్యక్రమానికి సంబంధించి మంజూరు చేసిన నిధులను వేటికి ఖర్చు పెట్టారో పూర్తి వివరాలు నాకు పంపలని, అట్లాగే దివ్యాంగులకు ఆసరాగా ఉండేందుకు పరికరాలు అందించేందుకు అమలు చేస్తున్న సుగమ్య భారత్ అభియాన్ మంచి ఫలితాలిస్తోంది. వందలాది మంది దివ్యాంగులకు కరీంనగర్ లో ఇచ్చినం. సిరిసిల్ల జిల్లాలో కూడా గతంలో ఇచ్చాం. ఈ విషయంలో అధికారులను అభినందిస్తున్నానని అన్నారు. నా వద్దకు కూడా చాలా మంది వస్తున్నారు. అందుకే ఈ రెండు జిల్లాల్లో ఇంకా ఎంత మంది దివ్యాంగులున్నారు. వారికి ఏయే పరికరాలు కావాలనీ, ఎంత ఖర్చవుతుందనే అంశంపై పూర్తి వివరాలు నాకు పంపంలాన్నారు. అందరికీ పరికరాలిద్దాం. అవసరమైతే ఎంపీ లాడ్స్ నిధులను వినియోగిద్దామని, అంతిమంగా నా లక్ష్యం ఒక్కటే నా పార్లమెంట్ నియోజకవర్గంలో పరికరాలు లేని దివ్యాంగులు ఉండకూడదు. అదే సమయంలో ఒకే దివ్యాంగికి రెండు, మూడు పరికరాలిచ్చి పథకాన్ని నీరుగారకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్క దివ్యాంగుడికి ఫలానా ఎక్విప్ మెంట్ అందలేదనే వార్త రాకూడదనీ అలాంటి ఈరోజు మనం తీసుకొద్దాంమని అన్నారు.

### ఉపాధి హామీ పథకం "నరేగా" పై...

కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో ఉపాధి హామీ పథకం కింద కూలీలకు ఆశించిన సంఖ్యలో ఎందుకు పనిదినాలు కల్పించలేకపోతున్నారు. 2024-25 ఈ ఆర్థిక సంవత్సరంలో కరీంనగర్ జిల్లాలో 2170 కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని దినాలు అందాయి. అట్లాగే గతేడాది 2023..24 ఆర్థిక సంవత్సరంలో కరీంనగర్ జిల్లాలో 7520 కుటుంబాలు వంద రోజులు పని దినాలను అందుకున్నాయి. దీన్నిబట్టి చూస్తేనే మనం పనులను ఎంపిక చేసే విధానము వారికి పని కల్పించే విషయంలో లోపం స్పష్టంగా కనిపిస్తుంది. సిరిసిల్ల జిల్లాలోనూ ఇదే పరిస్థితి. ఇక్కడ మరీ ఘోరం. ఈడ కేవలం 693 ఇళ్లలోని వారు మాత్రమే వంద రోజులు పనిని అందుకున్నారు. 90 వేలకు పైగా జాబ్ కార్డులుంటే చాలా తక్కువ మందికి పని కల్పిస్తున్నారు. అట్లాగే ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వేతనం కూడా తక్కువ వస్తోంది. వీటిపై సీరియస్ గా ద్రుష్టి సారించండి. కచ్చితంగా వంద రోజుల పని కల్పిస్తే ఆ కుటుంబాల్లోని పిల్లలకు ఉన్నతి 'ఉన్నతి' కార్యక్రమం ద్వారా ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇస్తాము అవసరమైతే ప్లేస్మెంట్ ఇస్తాం కదా.. తద్వారా ఆ కుటుంబమంతా బాగుపడుతుంది కదా విషయం తెలిసి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా అని అన్నారు. అంతిమంగా నా పార్లమెంట్ పరిధిలోని యువత ప్రతి ఒక్కరికీ వారి వారి అర్హతలకు తగినట్లుగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే నా లక్ష్యమని దయచేసి సహకరించాలని కోరుతున్నామని అన్నారు.

### ఎంపీ లాడ్స్ నిధులపై...

ఎంపీ నిధుల అభివృద్ధి పనుల విషయంలో అనుకున్నంత ప్రోగ్రెస్ కనిపించడం లేదు. ఈ ఏడాదికి సంబంధించి ఐదు కోట్ల ఖర్చు విషయంలో ఇంకా అనుకున్న పురోగతి లేదు. ముఖ్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లా విషయంలో మరి ఎందుకు నిధులను పక్కాగా వినియోగించలేకపోతున్నారు. ఇక్కడ అధికారులు కూడా ఉన్నారు. నాకున్న ఫీడ్ బ్యాక్ ప్రకారం ఎంపీ నిధులు అనేసరికి కొంచెం కావాలని ఆలస్యం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీని మీద నాకు క్లారిటీ ఇవ్వాలి. రెండు జిల్లాల్లో ఎంపీ నిధులతో చేపట్టిన పనుల పురోగతి ఏమిటి? గడువులోగా పనులెందుకు పూర్తి చేయలేకపోయారు? ఏయే చర్యలు తీసుకున్నారో తక్షణమే పూర్తి స్థాయిలో నివేదిక ఇవ్వాలాన్నారు. ఈ యొక్క సమావేశం లో నగర మేయర్ సునీల్ రావు, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఓఎస్డీ వంశీ, కరీంనగర్ అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీ కిరణ్ , శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్ పేయ్, కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, రెండు జిల్లాల ఉన్నతాధికారులు, త దిత రులు పాల్గొన్నారు.